## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ భారీగా తగ్గింది. మూడు రోజుల క్రితం వరకు సర్వదర్శనానికి 18 గంటల సమయం పట్టగా.. ప్రస్తుతం 6 గంటల్లోనే దర్శనం పూర్తవుతుంది. టైమ్ స్లాట్ దర్శనానికి 3 గంటలు, రూ.300 ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది. సోమవారం శ్రీవారిని 63,936 మంది భక్తులు దర్శించుకోగా, 18,697 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.4.55కోట్లు వచ్చింది. వచ్చే నెల 4 నుంచి జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 9 వరకు ఘాట్ రోడ్డులో బైకులకు అనుమతిలేదని టీటీడీ తెలిపింది

## ప్రజావాణికి 611 దరఖాస్తులు

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 611 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ 149, బీసీ వెల్ఫేర్ 123, మైనారిటీ వెల్ఫేర్ 94, విద్యుత్తుశాఖ 57, రెవెన్యూ 54, ఇతర శాఖలకు సంబంధించి 134 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు.

## డిగ్రీలో చేరేందుకు మరో చాన్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ): డిగ్రీ ఫస్టియర్‌లోని ఖాళీ సీట్ల భర్తీకి స్పెషల్ డ్రైవ్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేశారు. కౌన్సెలింగ్ బుధవారం నుంచే ప్రారంభమవుతుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఇప్పటికే ఇంజినీరింగ్ సీట్ల భర్తీ పూర్తయ్యింది. సీట్లు రాని విద్యార్థులు డిగ్రీలో చేరేందుకు వీలుగా కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. రూ. 400 రుసుముతో 4 నుంచి 9 వరకు రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. 9న స్పెషల్ క్యాటగిరీ సర్టిఫికెట్ వెరిఫికేషన్, 11న సీట్ల కేటాయింపు, 11 నుంచి 13 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేపట్టనున్నారు. 12, 13న కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## 9న ఎస్సైల పాసింగ్ ఔట్ పరేడ్

హైదరాబాద్, సెప్టెంబర్ (నమస్తే తెలంగాణ): పోలీసు అకాడమీలో 12 నెలలపాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది ఎస్సై అభ్యర్థులకు 9న పాసింగ్ ఔట్ పరేడ్‌ను నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరవుతున్నారు. 2022 ఏప్రిల్‌లో 17,516 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నాటి కేసీఆర్ ప్రభుత్వం పలు నోటిఫికేషన్లు విడుదల చేసింది. వాటిల్లో 16,929 కానిస్టేబుల్, తత్సమాన పోస్టులు, 587 ఎస్సై, తత్సమాన పోస్టులు ఉన్నాయి. గతేడాది ఆగస్టులోనే తుది ఫలితాలు ఇచ్చారు. అనంతరం ఆలస్యం చేయకుండా గతేడాది సెప్టెంబర్‌లో శిక్షణకు ఆహ్వానించగా.. 547 మంది ఈ ఏడాది సెప్టెంబర్‌లో శిక్షణ ముగించుకున్నారు. వీరిలో వివిధ విభాగాలకు చెందిన మహిళా ట్రైనీ ఎస్సైలు 147 మంది ఉన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 7న బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్
రాజధాని డీలక్స్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్
మల్లికార్జున 70 ఎంఎం ఏ/సి - కూకట్‌పల్లి

BOX OFFICE SHIVATHANDAVAME నేడే చూడండి


సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 10.50,2.30,5.50,9.45PM
సంగీత ఏ/సి - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
శివశక్తి ఏ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
ఈశ్వర్ ఏ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15



MYTHRI THEATRES విమల్ 70 ఎంఎం ఏ/సి - బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 70 ఎంఎం ఏ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | రాజధాని 70 ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70 ఎంఎం ఏ/సి - ఘట్‌కేసర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వినాయక చవితి శుభాకాంక్షలతో...
సెప్టెంబర్ 6న బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GLOBAL CINEMAS LLP

నేడే చూడండి


దేవి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఏ/సి - కూకట్‌పల్లి, లక్ష్మీకళామందిర్ ఏ/సి - అల్వాల్, భుజంగ ఏ/సి - జీడిమెట్ల, లక్ష్మీకళ - మూసాపేట
వెంకటరమణపద్మావతి - కాచిగూడ, మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్, ఆరాధన ఏ/సి - తార్నాక, శ్రీలక్ష్మి - శంషాబాద్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP